TGTEL/26/A5513

వార్తా దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 65 | 03 మంగళవారం నవంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

తెలంగాణకు 'మురసు' గండం..

మూడు రోజుల పాటు భారీ వర్షాలు

సోమవారం ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ హెచ్చరిక

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తీవ్ర తుపాను ప్రభావంతో తెలంగా ణలో రానున్న మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరానికి రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగాలు సిద్ధంగా ఉండాలని సూచించింది.



ఓట్ చోరీ జరిగితే రాహుల్, రేవంత్ ఎలా గెలిచారు?: రాంచందర్ రావు

- కేరళలో కాంగ్రెస్ విజయాన్ని ప్రస్తావించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు
- కాంగ్రెస్ అబద్ధాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శ
- అమిత్ షా హైదరాబాద్ పర్యటనతో ఆరోపణలకు సమాధానం ఇస్తారని వెల్లడి
- అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా వచ్చే అవకాశం ఉందని అంచనా
- వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో భాజపాదే అధికారమని ధీమా

ఓట్ చోరీ ఆరోపణలపై భాజపా తెలంగాణ అధ్యక్షుడు ఎన్. రాం చందర్ రావు కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగితే రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఎలా గెలిచారని ప్రశ్నించారు.

...మిగతా 2 లో...



మంత్రి పదవి ఇవ్వలేదు.. నిధులూ రావడం లేదు..

రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి ఆగ్రహం

- మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని రాజగోపాల్‌రెడ్డి ఆవేదన
- సీఎం, డిప్యూటీ సీఎంను కలిసినా నిధులు రావడం లేదని విమర్శ
- నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందని వ్యాఖ్య
- బిల్లులు చెల్లించక రోడ్డు పనులు నిలిచిపోతున్నాయని ఆరోపణ
- అభివృద్ధి జరగకపోతే ఎమ్మెల్యే పదవిని వదులుకుంటానని ప్రకటన



తెలంగాణ కాంగ్రెస్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సొంత ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కను కలిసి అడిగినా నియోజకవర్గానికి నిధులు రావడం లేదని వాపోయారు. అవసరమైతే ఎమ్మెల్యే పదవిని సైతం త్యాగం చేస్తానంటూ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో మరోసారి చర్చకు దారితీశాయి.

...మిగతా 2 లో...

ఓబీసీ గణనపై తీర్మానం చేయండి: సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ

- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్
- జనగణనలో ఓబీసీ కులగణనపై తీర్మానం చేయాలని విజ్ఞప్తి
- ఆదివాసీల మతానికి ప్రత్యేక కాలమ్ చేర్చాలని సూచన



జాతీయ జనగణనలో ఓబీసీల కులగణన చేపట్టేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు శాసనసభ, శాసన మండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక బహిరంగ లేఖ రాశారు. ఓబీసీ కులగణనతో పాటు, ఆదివాసీల మతాన్ని నమోదు చేసేందుకు కూడా ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానాలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా, బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం ప్రయోజనాలు అందడం లేదని కవిత తన లేఖలో పేర్కొన్నారు.

...మిగతా 2 లో...



నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర.. 29న భారీ బహిరంగ సభ

- కేటీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ బస్సు యాత్రకు సన్నాహాలు
- మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర
- రైతుల సాగునీటి కష్టాలను ఎండగట్టడమే లక్ష్యం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బస్సుయాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు.

...మిగతా 2 లో...

హైదరాబాద్ మెట్రోకు నిధుల జోరు.. ఫేజ్-2కు రూ.150 కోట్లు

- మెట్రో ఫేజ్-2కు రూ.150 కోట్లు మంజూరు
- రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయింపు
- పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఫేజ్-2 అధ్యయనాలు, సర్వేలకు నిధుల వినియోగం
- శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రో అనుసంధానం ప్రతిపాదన
- ఎయిర్‌పోర్టు నుంచి పాతబస్తీ వరకు.. మెట్రో రెండో దశకు ఊతం

హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి పరిష్కారం చూపడంతో పాటు ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తూ పరిపాలనా ఉత్తర్వులు జారీ చేసింది. రెండో దశ (ఫేజ్-2) పనుల కోసం రూ.150 కోట్లు, ప్రభుత్వ రుణాల పద్దు కింద మరో రూ.125 కోట్లు కేటాయించింది.నగరంలో పెరుగుతున్న జనాభా, ఐటీ, పారిశ్రామిక రంగాల విస్తరణకు అనుగుణంగా తాజా నిధులతో ఫేజ్-2కు సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనాలు, ప్రాథమిక పనులు, ప్రతిపాదిత కారిడార్ల సర్వేలు వేగవంతం కానున్నాయి.మరోవైపు ప్రభుత్వ రుణాల పద్దు కింద కేటాయించిన రూ.125 కోట్లతో మెట్రో ప్రాజెక్టు నిర్వహణ, ఆర్థిక బకాయిలకు సంబంధించిన అవసరాలను సమతుల్యం చేయాలని భావిస్తున్నారు. ఈ నిధుల కేటాయింపుతో ఫేజ్-2 పనులకు సంబంధించిన తదుపరి చర్యలు ముందుకు సాగనున్నాయి.


మురసు తుపాను ఎఫెక్ట్

ఏపీలో పలు జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలకు సెలవు

- మురసు తుపాను హెచ్చరికలతో ఏపీ అప్రమత్తం
- పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటన
- నెల్లూరు--నర్సాపురం మధ్య ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం
- కృష్ణా, గుంటూరు సహా ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్
- గంటకు 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచన

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుపాను తీవ్రరూపం దాల్చడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందుజాగ్రత్త చర్యగా కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. నవంబర్ 2వ తేదీన (సోమవారం) స్కూళ్లు, కాలేజీలను మూసివేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల జిల్లాలో రేపు కూడా సెలవు ప్రకటించారు.భారత వాతావరణ శాఖ (×వీణ) అంచనాల ప్రకారం, 'మురసు' తీవ్ర తుపానుగా బలపడి, నవంబర్ 2 అర్ధరాత్రి నుంచి 3వ తేదీ తెల్లవారుజాము మధ్య నెల్లూరు--నర్సాపురం మధ్య, ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని హెచ్చరించింది.ఈ హెచ్చరికల నేపథ్యంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, ఏలూరు జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా సెలవు వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.

...మిగతా 2 లో...



తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి...

- తెలంగాణను కాంగ్రెస్ ఏటీఎంగా మార్చుకుందని ఆరోపణ
- 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని వ్యాఖ్య
- ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదని విమర్శ
- ఈవీఎంలపై రాహుల్ గాంధీ వైఖరిని ప్రశ్నించిన షా
- తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిందని, ఆ పై సభలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.'లోకతంత్ర బచావో – అరాయాత్రను నిర్వహించింది. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రో భాగంగా జరిగింది. ఈవీఎంలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా స్పందించారు. ఈవీఎంల వల్లే ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నా యన్నది కాంగ్రెస్ వాదన అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు. కేరళం, హిమాచల ప్రదేశ్‌లో ఆ పార్టీ విజయాలు ఎలా సాధ్యమయ్యాయని నిలదీశారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్లు పూర్తి చేసుకున్నారని, ఆయన పాలనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. మోదీ ఇచ్చిన హామీలు అమలయ్యాయని పేర్కొంటూ, తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు.దేశంలోని అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోతోందని అమిత్ షా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని కాపాడటం రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అంతకుముందు సోమవారం మధ్యాహ్నం అమిత్ షా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు.

...మిగతా 2 లో...

త్రివర్ణ పతాకం చేతబూని హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర..

కదంతొక్కిన కాషాయ శ్రేణులు

- 'ఇండియా' కూటమికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా మహా పాదయాత్ర
- 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి' నినాదంతో బీజేపీ ర్యాలీ
- బషీర్‌బాగ్ నుంచి మొజాంజాహీ మార్కెట్ వరకు 1.5 కిలోమీటర్ల మేర పాదయాత్ర
- పాదయాత్రకు ముందు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో అమిత్ షా ప్రత్యేక పూజలు
- కాంగ్రెస్ తీరుపై సోషల్ మీడియా వేదికగా అమిత్ షా తీవ్ర విమర్శలు



"కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం హైదరాబాద్‌లో మహా పాదయాత్ర చేపట్టారు. 'ఇండియా' కూటమి చేపట్టిన ప్రచారాన్ని తిప్పికొట్టే లక్ష్యంతో బీజేపీ దేశవ్యాప్తం అనే నినాదంతో ఈ ర్యాలీని నిర్వహించారు.నగరంలోని బషీర్‌బాగ్‌లో ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఈ పాదయాత్ర ప్రారంభమైంది. జాతీయ జెండా చేతబూని అమిత్ షా ముందుకు సాగగా, ఆయనతో పాటు కేంద్ర మంత్రులు జ.శే పాదయాత్రలో పాల్గొంటున్నాను" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు.నగర పర్యటనలో భాగంగా, తొలుత అమిత్ షా చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఇతర బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర నేపథ్యంలో బషీర్‌బాగ్, నాంపల్లి, అబిడ్స్, కోఠి, అఫ్జల్‌గంజ్ సహా పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించి, వాహనాలను దారి మళ్లించారు.

TGTEL/26/A5513 వార్తదీపిక

మంత్రి పదవి ఇవ్వలేదు.. నిధులూ రావడం లేదు.. రేవంత్ ప్రభుత్వంపై కోమటిరెడ్డి ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

గట్టుప్పల్ మండలంలో పర్యటించిన సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవిపై మాట్లాడారు. పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని, అయినప్పటికీ మనసు చంపుకొని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కలిసినా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. తనకు మంత్రి పదవి ఇస్తే ఎక్కడికో వెళ్లిపోతాననే ఉద్దేశంతోనే ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు.నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేలాగా పోరాడాల్సి వస్తోందన్నారు. రోడ్ల నిర్మాణానికి టెండర్లు పిలుస్తున్నా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదని, దీంతో పనులు మధ్యలోనే నిలిచిపోతున్నాయని చెప్పారు. ప్రస్తుత పనులకే నిధులు ఇవ్వకపోతే కొత్త పనులు ఎలా చేపడతారని ప్రశ్నించారు. జీతాలు, రైతు భరోసా వంటి పథకాలకు నిధుల కేటాయింపులోనూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు.మునుగోడు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి జరగకపోతే పదవులను పట్టుకుని వేలాడబోనని, అవసరమైతే ఎమ్మెల్యే పదవిని వదులుకోవడానికి కూడా సిద్ధమని స్పష్టం చేశారు. గతంలో తాను కష్టపడి గెలిపించిన పలువురు నేతలు తనను మోసం చేశారని ఆరోపించారు. ఎవరికీ భయపడేది లేదని, రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.రాజగోపాల్‌రెడ్డి తాజా వ్యాఖ్యలతో సీఎం రేవంత్‌రెడ్డితో ఆయనకు విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి. గతంలోనూ ఇద్దరి మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరిగింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి పాల్గొన్న సభకు రాజగోపాల్‌రెడ్డి హాజరుకావడంతో పరిస్థితులు సద్దుమణిగాయని కాంగ్రెస్ వర్గాలు భావించాయి. అయితే రేడియల్ రోడ్ల టెండర్ల వ్యవహారం మళ్లీ వివాదానికి కారణమైంది. తన కుటుంబానికి చెందిన కంపెనీని ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపిస్తూ ఆయన న్యాయపోరాటం చేస్తున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో తాజా వ్యాఖ్యలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకా? లేక సీఎం రేవంత్‌రెడ్డితో మరోసారి నేరుగా తలపడేందుకు సంకేతమా? అన్న చర్చ మొదలైంది. ఇటీవల నిధుల విషయంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తీవ్రంగా స్పందించిన నేపథ్యంలో, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై పార్టీ నాయకత్వం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి...

మొదటిపేజీ తరువాయి

కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సహా పలువురు పార్టీ నేతలు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి చార్మినార్ సమీపంలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావుతో పాటు ఎంపీ రఘునందన్‌రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకున్న అమిత్ షా అక్కడ భోజన విరామం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో పాటు పలువురు ప్రముఖులతోనూ సమావేశమయ్యారు. అనంతరం ప్రారంభమైన పాదయాత్రలో కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, రాంచందర్‌రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు 'లోకతంత్ర బచావో – అరాచకత హటావో' (ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం -- అరాచకవాదాన్ని అంతం చేద్దాం) అనే పేరు పెట్టింది. ఢిల్లీలో నిన్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు నిర్వహించిన 'ఓట్ చోరీ' వ్యతిరేక ర్యాలీకి ప్రతిగా, ఎస్ఐఆర్‌పై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని బీజేపీ నేతలు ప్రకటించారు. హైదరాబాద్ పాదయాత్రతో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ ప్రణాళిక రూపొందించింది.

ప్రేమించి పెళ్లి చేసుకుంటా నని చెప్పి మోసం చేసి, యువతి మరణానికి కారణం అయిన వ్యక్తి అరెస్ట్.

వార్త బిపీక న్యూస్ :

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ మండల కేంద్రానికి చెందిన దక్కలి చిన్నయ్య లక్ష్మమ్మ దంపతులకు ఐదుగురు కూతుర్లు ఉన్నారు అందులో మూడవ కూతురు అయిన దక్కలి చంద్రకళ (30ఎతీం) అమ్మాయి కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీలో ఎల్ ఎల్ బి ద్వితీయ సంవత్సరం చదువుతుంది. గతంలో పరిచయము ఉన్న మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీకి చెందిన గజ్జల హరికృష్ణ అను అతనితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది తర్వాత కాలంలో హరికృష్ణ చంద్రకళను పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి పలుమార్లు శారీరకంగాను దగ్గరయ్యాడు. కొద్ది రోజుల తర్వాత నేను పెళ్లి చేసుకోనని నువ్వు చస్తే మరొక అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని చంద్రకళను శారీరకంగాను మానసికంగాను బాధపెట్టి ఆత్మహత్య చేసుకునేలా పురమాయించాడు. నిన్న చంద్రకళ మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో తన హాస్టల్ గదిలో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆత్మహత్యకు కారణమైన నిందితుని కొత్తపల్లి పోలీస్ వారు అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారని కొత్తపల్లి పిఎస్ ఎస్ హెచ్ ఓ శ్రీ బిల్లా కోటేశ్వర్ గారు తెలిపినారు. దర్యాప్తు కొనసాగుతుందని తెలిపినారు



ఏపీ రెండు రకాల వైపరీత్యాలతో సతమతమవుతోంది.. తక్షణమే సాయం అందించండి: కేంద్రబృందంతో చంద్రబాబు

అర్నబ్ తుపాను నష్టం అంచనా వేసేందుకు ఏపీలో పర్యటిస్తున్న కేంద్రబృందం

కేంద్రబృందంతో సమావేశమైన సీఎం చంద్రబాబు

అర్నబ్ తుపాను వల్ల ప్రాథమికంగా రూ.4,526 కోట్ల నష్టం వాటిల్లినట్టు చంద్రబాబు వెల్లడి

రాష్ట్రానికి త్వరితగతిన సాయం అందించాలని కేంద్ర బృందానికి సీఎం విజ్ఞప్తి

ఒకవైపు కరవు, మరోవైపు తుపానులతో ఏపీ ఇబ్బందులు పడుతోందని వెల్లడి

అర్నబ్ తుపాను కారణంగా రాష్ట్రానికి ప్రాథమిక అంచనాల ప్రకారం రూ. 4,526 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు రాష్ట్రంలో పర్యటిస్తున్న కేంద్ర బృందంతో సోమవారం ఆయన సమావేశమై పరిస్థితిని వివరించారు. ఈ కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుపాను సమాచారం అందిన వెంటనే స్పందించి, నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ), ఆధునిక టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించుకోవడం వల్లే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. తుపాను నష్టంపై ప్రాథమిక నివేదికను వెంటనే కేంద్రానికి పంపించాం" అని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఒక విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటోందని, ఒకవైపు రాయలసీమలో ఎల్ నినో వంటి తీవ్ర కరవు



పరిస్థితులు నెలకొంటే, మరోవైపు కోస్తా ప్రాంతం వరుస తుపానులతో అతలాకుతలమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్నబ్ తుపాను మిగిల్చిన నష్టం నుంచి కోలుకోకముందే 'మురసు' రూపంలో మరో తుపాను ముప్పు పొంచి ఉందని గుర్తుచేశారు.తుపాను ప్రభావంతో వ్యవసాయ, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం వివరించారు. ముఖ్యంగా కొబ్బరి, అరటి తోటలు పూర్తిగా నేలమట్టమయ్యాయని తెలిపారు. కరవును తట్టుకునేందుకు రాయలసీమ రైతులను ఉద్యాన పంటల వైపు ప్రోత్సహిస్తుంటే, ఇప్పుడు ఆ పంటలు కూడా తుపానుల బారిన పడటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆక్వా కల్చర్ రంగానికి కూడా భారీ నష్టం వాటిల్లిందని, మత్స్యకారుల పడవలు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. విద్యుత్, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. గతంలో హుద్ హుద్, తిత్లీ, మొంథా వంటి తుపానులు కూడా రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీశాయని ప్రస్తావించారు.ప్రస్తుతం 7 వేల మంది సిబ్బందితో విద్యుత్ పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని, సహాయక చర్యలను ఆర్టీజీఎస్ ద్వారానే పర్యవేక్షిస్తున్నామని సీఎం వివరించారు. కేంద్ర బృందం త్వరితగతిన తమ సిఫార్సులను కేంద్రానికి అందించి, రాష్ట్రానికి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. కేంద్రం అందించే సత్వర సాయం, ఈ కష్టకాలంలో రాష్ట్రానికి ఎంతో ఊరటనిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.

మురసు తుపాను ఎఫెక్ట్

ఏపీలో పలు జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలకు సెలవు

మొదటిపేజీ తరువాయి

బాపట్ల జిల్లాలో నవంబర్ 2, 3 తేదీల్లో రెండు రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు.తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు సూచించారు. ఈ సెలవులను తదుపరి ప్రభుత్వ సెలవు రోజుల్లో భర్తీ చేయనున్నట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అధికార యంత్రాంగం సహాయక చర్యలకు సిద్ధంగా ఉంది.

ఓట్ చోరీ జరిగితే రాహుల్, రేవంత్ ఎలా గెలిచారు?: రాంచందర్ రావు

మొదటిపేజీ తరువాయి

ఎస్ఐఆర్ ప్రభావం ఉంటే కేరళలో కాంగ్రెస్ ఎలా విజయం సాధించిందని నిలదీశారు. కాంగ్రెస్ అబద్దాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శించారు.కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానం చెప్పేందుకే కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు వస్తున్నారని రాంచందర్ రావు తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు నమ్మకం పోయేలా చేయడం ప్రమాదకరమన్నారు. అలాంటి పరిస్థితులు దేశంలో అరాచకానికి దారితీస్తాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజలకు వివరించేందుకే అమిత్ షా పర్యటన చేపడుతున్నారని చెప్పారు.అమిత్ షా పాదయాత్రకు లక్ష మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉందని రాంచందర్ రావు వెల్లడించారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు హైదరాబాద్ వేదికగా అమిత్ షా సమాధానం చెబుతారని అన్నారు.తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో భాజపా కచ్చితంగా అధికారంలోకి వస్తుందని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు.

నవంబర్ 11 నుంచి కేటీఆర్ బస్సు యాత్ర.. 29న భారీ బహిరంగ సభ

మొదటిపేజీ తరువాయి

మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగుతుందని వివరించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు.మరోవైపు, తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివస్‌ను పురస్కరించుకుని నవంబర్ 29న భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

ఓబీసీ గణనపై తీర్మానం చేయండి: సీఎం రేవంత్‌కు కవిత బహిరంగ లేఖ

మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా ఓబీసీల జనాభాపై చట్టబద్ధమైన, అధికారిక గణాంకాలు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని ఆమె అభిప్రాయపడ్డారు. కులాల వారీగా లెక్కలు తేలితేనే వారికి సంక్షేమ ఫలాలు సరిగ్గా అందుతాయని స్పష్టం చేశారు.అదేవిధంగా, ఆదివాసీల ప్రత్యేక జీవనశైలి, సంస్కృతి, ప్రకృతి ఆరాధనను దృష్టిలో ఉంచుకుని జనగణనలో వారి మతాన్ని నమోదు చేయడానికి ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నుంచి ఇంటింటి జనగణన కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ తీర్మానాలను ఆమోదించాలని కవిత కోరారు.

హైదరాబాద్‌లో అమిత్ షాను కలిసిన చిరంజీవి, రామ్ చరణ్

కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో చిరంజీవి, రామ్ చరణ్ భేటీ

ఏఐ డీప్‌ఫేక్, మార్ఫింగ్ సమస్యపై అమిత్ షాకు వివరించిన వైనం

కఠిన చట్టాలు తెస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని అమిత్ షా హామీ

ఈ అంశంపై లిఖితపూర్వక వినతిపత్రం ఇవ్వాలని చిరంజీవికి సూచన

సమన్వయ బాధ్యతలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి అప్పగింత



కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సోమవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. బీజేపీ మహా పాదయాత్రలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన అమిత్ షాను, బేగంపేటలోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో వారు కలిశారు. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న ఓ తీవ్రమైన సమస్యను చిరంజీవి ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది.ప్రస్తుతం సినీ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఏఐ టెక్నాలజీని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. డీప్‌ఫేక్, మార్ఫింగ్ ద్వారా అసభ్యకరమైన, అభ్యంతరకరమైన కంటెంట్‌ను సృష్టిస్తున్నారని, దీనివల్ల కళాకారులు, ముఖ్యంగా నటీమణులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని వివరించారు. టాలీవుడ్‌తో పాటు యావత్ భారత సినీ పరిశ్రమ తరఫున ఈ సమస్యపై కఠినమైన చట్టాలు తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు.చిరంజీవి చెప్పిన విషయాలను అమిత్ షా సావధానంగా విన్నారు. ఈ సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న ఆయన, దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. టెక్నాలజీని దుర్వినియోగం చేసి కళాకారులు, మహిళల గౌరవానికి భంగం కలిగించే వారిపై కఠినమైన మార్గదర్శకాలు, శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు.ఈ విషయంపై పూర్తి వివరాలతో లిఖితపూర్వక వినతిపత్రం సమర్పించాలని చిరంజీవికి అమిత్ షా సూచించారు. దీనికి సంబంధించిన సమన్వయ బాధ్యతలను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి అప్పగించారు. హోంమంత్రి సానుకూలంగా స్పందించడంపై చిరంజీవి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకునే చర్యలతో చిత్ర పరిశ్రమకు త్వరలోనే ఊరట లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ భేటీలో చిరంజీవి అమిత్ షాను శాలువాతో సత్కరించి, మెమెంటోను బహూకరించారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి

జిల్లాలో పిర్యాదులు 68 దరఖాస్తులు

సంగారెడ్డి, నవంబర్ 2, వార్త దిపీక (న్యూస్ ప్రతినిధి):

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తుల విషయంలో అధికారులు అలసత్వం వహించరాదని అదనపు కలెక్టర్ సంగీత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తుంటారని, వారి సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 68 దరఖాస్తులు అందాయి. వీటిలో సంగారెడ్డి 21, నారాయణఖేడ్ 3, జహీరాబాద్ 2, జిల్లా కలెక్టరేట్‌లో 42 దరఖాస్తులు వచ్చాయి. అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని అధికారులు వెల్లడించారు. వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ముఖ్యమంత్రి ప్రజావాణికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దీత సమయంలో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి, సోషల్ వెల్ఫేర్ డి డి అఖిలేష్ రెడ్డి, జిల్లా బి సి సంక్షేమాధికారి జగదీష్, జిల్లా సంక్షేమాధికారిణి లలితా కుమారి, జిల్లా వైద్యాధికారిణి లలిత దేవి, డిఏంహెచ్ ఓ వసంతకుమారి, లాయర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఆకస్మిక తనిఖీ..!

ఆర్ఐ స్టోర్, మోటార్ వెహికల్, డాగ్ స్క్వాడ్, బీడీ టీమ్ విభాగాల పనితీరు, నిర్వహణపై సమీక్ష

ఐజీ షానవాజ్ ఖాసిం

ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు

నేరాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి





సంగారెడ్డి, నవంబర్ 2, వార్త దిపీక న్యూస్ :


వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్ ఐజీ షానవాజ్ ఖాసింకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఐజీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, జిల్లా ఎస్పీతో కలిసి ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఆవరణలో మొక్కలు నాటారు. ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లోని ఆర్ఐ స్టోర్, మోటార్ వెహికల్ సెక్షన్, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాటి నిర్వహణ, పనితీరు, సిబ్బంది విధుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఆయుధాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధి నిర్వహణ సమయంలో బాడీ ప్రొటెక్టర్లు, లాఠీలు, హెల్మెట్లు తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. ఆర్ఐ స్టోర్‌లోని ప్రతి వస్తువు వినియోగానికి సిద్ధంగా, మంచి స్థితిలో ఉండాలని, సంబంధిత అధికారులు వాటి నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. మోటార్ వెహికల్ సెక్షన్‌ను తనిఖీ చేస్తూ ప్రతి పోలీసు వాహనం మంచి కండిషన్‌లో ఉండేలా ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించాలని, వాహనాలు నిరుపయోగంగా ఉండకుండా చూడాలని సూచించారు. వాహనాల పరిస్థితిని క్రమం తప్పకుండా తనిఖీ చేసి, వాహనాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఇన్‌చార్జీ సిబ్బందికి రివార్డులు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం డీఎస్పీలతో నిర్వహించిన సమీక్షలో ఐజీ మాట్లాడుతూ ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, తరచూ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు వాహనాలపై నిఘా పెంచి అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరాల నివారణకు ముందస్తు సమాచార సేకరణ, పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు, డీఎస్పీలు సత్యయ్య గౌడ్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, సురేందర్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్ఐలు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, శ్రీనివాస రావు, ఇన్‌స్పెక్టర్లు రమేష్, సదా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ పయనం..!

సంగారెడ్డి, నవంబర్ 2, వార్త దిపీక న్యూస్ :

ఎన్నికల సంఘంపై, ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న మహా పాదయాత్రలో సంగారెడ్డి జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు. సోమవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మహా పాదయాత్రలో భాగస్వాములౌవుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మా గళాన్ని వినిపించేందుకు సిద్ధమయ్యారు. పార్టీ సిద్ధాంతమే మా బలం అంటూ నాయకుల ఐక్యతే మా శక్తి... ప్రజాస్వామ్య పరిరక్షణే మా లక్ష్యం..! బీజేపీ నాయకులు అన్నారు. జిల్లా బీజేపీ నాయకులు రవి శంకర్, జిల్లా కార్యదర్శి అశ్వంత్, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి సాయి కుమార్, మాజీ మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ గౌడ్, అవన్ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహా పాదయాత్రకు బరంగూడ బీజేపీ నాయకులు





పటాన్ చెరు, నవంబర్ 2, వార్త దిపీక న్యూస్ :

హైదరాబాద్‌లో సోమవారం నిర్వహిస్తున్న మహా పాదయాత్రలో పాల్గొనేందుకు బీరంగూడ డివిజన్ నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సోదరీమణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బీజేపీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో సుమారు 200 మందితో కూడిన బృందం హైదరాబాద్‌కు బయలుదేరారు. ప్రజా సమస్యలపై పోరాటంలో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజల గొంతుకగా నిలవడం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడడం భారతీయ జనతా పార్టీ కార్యకర్తల బాధ్యత. ప్రజల మద్దతు, కార్యకర్తల ఐక్యతే మన బలం. ప్రజాహితం కోసం చేపట్టే ప్రతి కార్యక్రమంలో బీరంగూడ డివిజన్ బీజేపీ శ్రేణులు ముందుంటాయని ఈర్ల రాజు ముదిరాజ్ పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు, మహిళలు కలిసికట్టుగా మహా పాదయాత్రకు తరలివెళ్లి పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ పార్టీ సేవదళ్ మైనార్టీ అధ్యక్షునిగా సయ్యద్ మౌలాన

జహీరాబాద్, నవంబర్ 2, వార్త దిపీక న్యూస్ :



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవదళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జీతెందర్, జిల్లా కాంగ్రెస్ సేవదళ్ అధ్యక్షులు కరుణం సందీప్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవదళ్ ఉపాధ్యక్షులు అయిదాల నర్సింలు ఆధ్వర్యంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సేవదళ్ మైనార్టీ అధ్యక్షులుగా సయ్యద్ మౌలానా నియామితులయ్యారు.

నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సేవదళ్ మైనార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ మౌలాన మాట్లాడుతూ తమపై నమ్మకంతో భాద్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాలు, ప్రతి ఇంటికి 200ల యూనిట్లు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నీరు పేదలకు రేషన్ కార్డులు, రైతులకు వ్యవసాయానికి డ్రిప్, ఇందిరమ్మ ఇండ్లు వంటి తదితర సంక్షేమాలపై ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మైనార్టీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టబడి ఉందని పేర్కొన్నారు.

సీసీఐ ధరలతో పత్తి సాగు రైతులకు తీవ్ర నష్టం

జిల్లాలో ఎన్ని మండలాలను కరువుగా గుర్తించాలి..!

సీపీఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి

సదాశివపేట, నవంబర్ 2, వార్త దిపీక న్యూస్ :

విదేశాల నుండి దిగుమతి చేసుకునే పట్టికి కస్టమ్స్ సుంకం మినహాయింపును డిసెంబర్ 31వరకు పొడగిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం సదాశివపేటలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో సీపీఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని దీంతో పేదలు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని రేవంత్ సర్కార్ ముందస్తు ప్రణాళికలతో నాయకులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రతి పంట మార్కెట్కు వస్తున్న సమయంలో దిగుమతి పట్టిపై సుంకం మినహాయింపును తొలగించడం వల్ల విదేశీ పత్తి చౌకగా అందుబాటులోకి వచ్చి దేశంలో పండే పత్తి పంటకు డిమాండ్ తగ్గే ప్రమాదం ఉందన్నారు. రైతులు పండించిన పత్తికి ఇప్పటికే గిట్టుబాటు ధర లభించడం లేదని, ఇతర పత్తి సాగుకు రూ. 60 వేలు పెట్టుబడి రైతులు పెట్టారని కౌలు రైతులు మరో అదనంగా 20 నుండి 20వేల వరకు భూములకు కవులు చెల్లించారని దీంతో ఎకరాకు 85వేల రూపాయల వరకు ఖర్చు వచ్చిందన్నారు. ఎకరాకు 4 క్వింటాళ్ల పత్తి మాత్రమే వస్తుందన్నారు. మద్దతు ధర క్వింటాలుకు రూ.8,267నుండి రూ!8,667ల వరకు చెల్లి స్తున్నరన్నారు. ప్రైవేటు వ్యక్తులు క్వింటాలుకు రూ. 7వేల నుండి రూ. 7500 వరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం సీ 2+50శాతం సూత్రంతో గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. ఎల్ ని నో ప్రభావంతో జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రభుత్వం గుర్తించి రైతులకు పరిహారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్, మంజుల తదితరులు పాల్గొన్నారు.



గీత పారిశ్రామిక సహకార సంఘంలో అవకతవకలు

84 మంది సభ్యులకు అన్యాయంగా తీసివేశారు

ఆదనపు కలెక్టర్ సంగీతకు వినతి

సంగారెడ్డి, నవంబర్ 2, వార్త దిపీక న్యూస్ :

హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు. వారి పాలకవర్గం ఇష్టానుసారంగా సంఘాన్ని నడుపుతున్నారని వారిపై చర్య తీసుకుని సంఘ సభ్యులందరికీ సమన్యాయం చేయాలని కోరుతూ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంగీతకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. హత్నూర గీత పారిశ్రామిక సహకార సంఘం లో 84 మంది సభ్యులకు వాటాదనం ఇవ్వకుండా అధ్యక్షులు వారి పాలకవర్గం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వారిపై చర్య తీసుకొని నిరుపేద గీత కార్మిక కుటుంబాలకూ వాటాదనముఇప్పించిఆదుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరాట సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు చంద్రం దుర్గ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు పటేల్ యాదగౌడ్, నిరుపేద గీత, కార్మికులు నరసింహ గౌడ్, నారాయణ గౌడ్, మల్కాపురం వెంకటేశం గౌడ్, పద్మ రాజు గౌడ్, చంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


TGTEL/26/A5513 వార్త దీపిక

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం మోద్దు

బోనస్ బకాయిలను వెంటనే చెల్లించాలి


కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట, నవంబర్ 2, వార్త దీపిక న్యూస్ :

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. సదాశివపేట మండలం పెద్దాపూర్ రైతు వేదికలో నందికంది పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం సంగారెడ్డి మండలం నాగపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులందరికీ సమాన ప్రాధాన్యత కల్పించాలని, దళారీ వ్యవస్థకు తావులేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించాలని సూచించారు. ప్రతి క్వింటాల్ సన్న ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను తప్పనిసరిగా అందించాలని, గత ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను సైతం వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతలు, పంట రుణాలు, ఎరువుల కొరత వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచడంతో పాటు ధాన్యం రవాణాలో ఎలాంటి జాప్యం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటాయని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ప్రభుత్వ ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాముగోపాల్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు, చక్రపాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సుధాకర్, లక్ష్మారెడ్డి, సర్పంచ్ అశోక్ గౌడ్, రాజు, మనీష్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా చిన్నారి జన్మదిన వేడుకలు

ఝరాసంగం, నవంబర్ 2, వార్త దీపిక న్యూస్ :

మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ నవీన్ కూతురి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు హాజరయ్యారు. అనంతరం చిన్నారిని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మాజీ ఎంపీపీ సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు జగదీష్, సర్పంచ్ వినోద బాల్ రాజ్, ఉప సర్పంచ్ అనిల్, తుమ్మన్ వల్లి సర్పంచ్ సోహేల్, నాయకులు శశి వర్ధన్ రెడ్డి, నాగేశ్వర్ సజ్జన్ ,విజయ్, ఉల్లాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



రైతులను ఆదుకోవాలి..!

బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ శ్రీశైలంరెడ్డి

తాండూర్, నవంబర్ 2, వార్త దీపిక న్యూస్ :


ఎండిపోయిన పంట పొలాల పరిశీలన రైతులను ఆదుకోవాలని డిమాండ్ యాలాల్ మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి చేతులు దులుపుకుంటే సరిపోదని నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తాండూర్ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ శ్రీశైల్ రెడ్డి పంజుగుల వివరించారు. సోమవారం యాలాల మండలంలో ఎండిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలినో ప్రభావంతో వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో వరి,కంది, పత్తి పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని తెలిపారు. పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం రైతులకు పరిహారం ఇవ్వడంలో జాప్యం చేస్తుందన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి పార్టీలకతీతంగా నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మరో రెండేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుంది కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రైతులకు 24 గంటల కరెంటు పుష్కలంగా సాగునీరు అందించి వ్యవసాయానికి పూర్వ వైభవం తీసుకొస్తామని దీమా వ్యక్తం చేశారు. రైతులు అధైర్య పడవద్దని బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు వారి పక్షాన ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో మాజీ జడ్పిటిసి సిద్ధిరాల శ్రీనివాస్ వెంకట్ రెడ్డి ఆశన్న కృష్ణా రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సేవదళ్ మైనార్టీ అధ్యక్షునిగా సయ్యద్ మౌళాన

అధికారుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు?

మన్సాన్‌పల్లి 189 సర్వే నంబర్‌లో వివాదాస్పద భూమిపై నిర్మాణాలు

ఒకే రోజులో పంచాయతీ అనుమతులా?



సంగారెడ్డి, నవంబర్ 2, వార్త దీపిక న్యూస్ :

కొండాపూర్ మండల పరిధిలోని మన్సాన్‌పల్లి గ్రామ పరిధిలోని 189 సర్వే నంబర్‌లో నిర్మాణాల వ్యవహారం అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) శుక్రవారం హెచ్చరించిన ప్పటికీ.. మరోవైపు వివాదాస్పద భూమిలో నిర్మాణాలు కొనసాగుతుండటం, ఒకే రోజులో పంచాయతీ అనుమతులు జారీ అయినట్లు ప్రచారం జరుగుతుండటంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

హెచ్చరికలు ఒకవైపు.. నిర్మాణాలు మరోవైపు!

మన్సాన్‌పల్లి 189 సర్వే నంబర్‌లో అక్రమ నిర్మాణాలపై వచ్చిన కథనాలకు స్పందించిన ఎంపీఓ యాదగిరి వెంచర్ యజమానులను హెచ్చరించినట్లు సమాచారం. సంబంధిత అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హెచ్చరికలు చేసిన కొద్ది రోజులకే సదరు సర్వే నంబర్‌లో పంచాయతీ అనుమతులు జారీ అయినట్లు ప్రచారం జరుగుతుండటం అధికారుల పనితీరుపై అనుమానం

ఒకే రోజులో అనుమతులు ఎలా సాధ్యం?

సాధారణంగా నిర్మాణ అనుమతుల కోసం సమర్పించిన దరఖాస్తులు, భూమి వివరాలు, రెవెన్యూ రికార్డులు, సంబంధిత శాఖల అనుమతులను పరిశీలించాల్సి ఉంటుంది. అలాంటిది 189 సర్వే నంబర్‌లో ఒకే రోజులో పంచాయతీ అనుమతులు ఎలా జారీ అయ్యాయి? భూమి స్థితిగతులను పూర్తిస్థాయిలో పరిశీలించారా? రెవెన్యూ శాఖ నుంచి నివేదిక తీసుకున్నారా? నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారా? అన్న ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

వివాదాస్పద భూమిలో నిర్మాణాలు.. అధికారుల అండదండలపై అనుమానాలు!

189 సర్వే నంబర్‌కు సంబంధించి ప్రభుత్వ భూమి, 22-ఏ జాబితా, నిషేధిత జాబితా, అంశాలపై వివిధ ఆరోపణలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భూమి స్వభావంపై స్పష్టత లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారా? అధికారుల అండదండలతోనే అక్రమ నిర్మాణాలకు మార్గం సుగమమవుతోందా? అన్న అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.భూమి వాస్తవ స్థితి, అనుమతుల చట్టబద్ధత, అధికారుల పాత్రపై అధికారిక విచారణ జరిపి నిర్ధారించాల్సి ఉంది. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

జిల్లా అధికారులు స్పందించాలి!





ఎంపీఓ హెచ్చరికల తర్వాత జరిగిన పరిణామాలపై జిల్లా పంచాయతీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు ఎప్పుడు దరఖాస్తు చేసుకున్నారు? ఏ పత్రాల ఆధారంగా మంజూరు చేశారు? రెవెన్యూ రికార్డులను పరిశీలించారా? నిబంధనలు పాటించారా? అనే అంశాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల హెచ్చరికలు కాగితాలకే పరిమితమ వుతున్నాయా? లేక నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయా? ఒకే రోజులో అనుమతుల మంజూరు వెనుక ఏం జరిగింది? అన్న ప్రశ్నలకు ఉన్నతాధికారుల విచారణతోనే సమాధానం లభించనుంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవదళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జీతెందర్, జిల్లా కాంగ్రెస్ సేవదళ్ అధ్యక్షులు కరుణం సందీప్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవదళ్ ఉపాధ్యక్షులు అయిదాల నర్సింలు ఆధ్వర్యంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సేవదళ్ మైనార్టీ అధ్యక్షులుగా సయ్యద్ మౌలానా నియామితులయ్యారు.

నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సేవదళ్ మైనార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ మౌళాన మాట్లాడుతూ తమపై నమ్మకంతో భాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాలు, ప్రతి ఇంటికి 200ల యూనిట్లు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నీరు పేదలకు రేషన్ కార్డులు, రైతులకు వ్యవసాయానికి డ్రిప్, ఇందిరమ్మ ఇండ్లు వంటి తదితర సంక్షేమాలపై ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మైనార్టీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టబడి ఉందని పేర్కొన్నారు.



రామ్ లీలా మైదానంలో ఓటు బచావో దేశ్ బచావో

తాండూర్, నవంబర్ 2, వార్త దీపిక న్యూస్ :

ఢిల్లీలోనే రాంలీల మైదానంలో ఏఐసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు బచావో దేశ్ బచావో భారీ బహిరంగ సభకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ధారాసింగ్ తో పాటు తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు టిపిసిసి నాయకులు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఓటర్ల జాబితాలలో అవకతవకలు ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు జరగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని ఓటర్ల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన సభలో నిరసన తెలిపారు.



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984